రాగం : తాళం : గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు సంగీతం : కె. రామాచారి

# 10. హేమంతం

ప || హేమంతం వచ్చిందొక సీమంతిని లీల
మురువులెన్నో కురిపిస్తూ ముచ్చట భువినేల ||హే||

చ ||1 దినము తరిగి రేయి పెరిగి దినకరుడే హాయి గొలుప
చలి మంటల వెలుగుల్లో నులి వెచ్చని ఊహలుంచి ||హే||

చ ||2 కళ్ళములో సస్యరాశి కని కష్టాలన్ని మరచి
నిలచిన కర్షక లోకపు నెలవుల్లో అశనించి ||హే||

చ ||3 బంతిపూల, చేమంతుల పచ్చని గుమ్మడి తీవల
కనువిందుగ జనపదాల తీర్చి వన్నెలెన్నో పొదిగి – ||హే||